ఆదివారం 09, నవంబర్ 2025



తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్

## ఈ నెల 10 ,11వ తేదీలలో సెలవు దినాలు



**మేడ్చల్ ప్రతినిధి, నవంబర్ 09, (అక్షరగళం):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లాలోని బాలానగర్ మండలంలో పోలింగ్ నిర్వహిస్తున్న బూతుల కేంద్రాల కార్యాలయాలకు, సంస్థలకు ఈ నెల 10 ,11 వ తేదీలలో వేతనంతో కూడిన సెలవు దినాలుగా ప్రకటించారు. ఇందుకు సంబంధించి మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఈ నెల 9న ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

# చేతిగుర్తుకు ఓటు వేసి.. నవీన్ యాదవ్‌ను గెలిపించాలి

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

### - యూసుఫ్ గూడాలో గడపగడపకు తిరుగుతూ ప్రచారం

**ఆమనగల్లు, నవంబర్ 09 (అక్షర గళం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతిగుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం యూసుఫ్ గూడా డివిజన్ లోని వెంకటగిరిలో ఆమనగల్లు, కడ్తాల్ మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి చివరి రోజు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు..

ఈనెల 11 తేదీన జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ గెలిపించాలని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వంలో అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే చేతి గుర్తుపై ఓటువేసి గెలిపించండని కోరారు. ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా, యువతకు అవకాశాలు లభించేలా, జూబ్లీహిల్స్ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగలాంటే నవీన్ యాదవ్ విజయమే మార్గమన్నారు. నవీన్ యాదవ్ చాలా సంవత్సరాలుగా పేదలకు సహాయ కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్టం చేసిందని, దళిత, బడుగుబలహీన వర్గాలు మైనార్టీలు కాంగ్రెస్ కి అండగా ఉండి నవీన్ యాదవ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, రవికాంత్ గౌడ్ ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, మాజీ సర్పంచ్లు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, కడమోని శ్రీశైలం, డైరెక్టర్ చేగురి వెంకటేష్, వెంకట్ రెడ్డి, అంజన్ రెడ్డి, మహేందర్ గౌడ్, పర్వతాలు, శ్రీను నాయక్, గాజుల రమేష్, కాలే మల్లయ్య, విజయ్ నాయక్, హరిలాల్, పులికంటి మైసయ్య, రామక్రిష్ణ, పత్య నాయక్, జైపాల్, బద్ది వెంకటేష్, రాజ్య నాయక్, పత్య, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



చపాతీ చేస్తూ.. ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

## ధన్వంతరి ఆర్ఎంపి, పీఎంపీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆత్మీయ సమ్మేళనం

**కుత్బుల్లాపూర్, నవంబర్ 09, (అక్షర గళం):** గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధి ఐడిపిఎల్‌లోని ఎల్ ఎస్ ఫంక్షన్ హాల్లో ధన్వంతరి ఆర్ ఎమ్ పి, పి ఎమ్ పి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బతుకు భరోసా అనే పేరుతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి వివిధ మండలాలలోని ప్రథమ చికిత్సనందిస్తున్న సభ్యులు ఒక్కతాటిపైకి వచ్చి ధన్వంతరి ఆర్ఎమ్‌పి, పి ఎమ్ పి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా నిర్వాహకులు చిలగాని శోభన్ బాబు, కుర్ర రవీందర్ గౌడ్, కీలుకాని భాస్కర్, వంగరి విష్ణు, పెండెం నాగభూషణం, కూచన సమ్మయ్య, ఘంటా ధన్ రాజ్, యరమాద హరి నారాయణ మాట్లాడుతూ సమస్య మాది, పరిష్కారం కూడా మాదే అనే నినాదం తో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుండి సుమారు ఐదు వందల మంది సభ్యులు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు.

## నవీన్ గెలుపును ఎవరూ ఆపలేరు : మిద్దెల జితేందర్

**ఆమనగల్లు, నవంబర్ 09 (అక్షర గళం):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును ఎవరూ ఆపలేరని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ స్పష్టం చేశారు. ఆదివారం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని రహమత్ నగర్ లో సేవాదళ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం మిద్దెల జితేందర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజల సంతోషంగా ఉన్నారని, ప్రతి పక్ష పార్టీలకు గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తిరిగి వారు మాయమాటాలతో జూబ్లీహిల్స్ లో ఓట్లు అడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ కాలం చెల్లిన పార్టీ అని, ఆ పార్టీ నాయకులు చెప్పే మోసపూరిత వాగ్దానాలు ఇక్కడి ఓటర్లు నమ్మే స్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్రం ఉపాధ్యక్షుడు వాజీద్, కార్యదర్శి కానుగుల దశరథం, సురేందర్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మిద్దెల మల్లేష్ తదితరులు ఉన్నారు.





స్నేహితుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తున్న బాల్యమిత్రులు

## స్నేహితుడి కుటుంబానికి అండగా

### - ఉదారతను చాటిన స్నేహబంధం

**ఆమనగల్లు, నవంబర్ 09 (అక్షర గళం):** వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు.

ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకోని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే... కడ్తాల్ మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన ఈర్లపల్లి మల్లేష్ గత నెలలో అనారోగ్యంతో మృతి చెందాడు. 2000-01 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన బాల్య మిత్రులంతా కలిసి మృతుని ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.15,500 వేలును సేకరించారు. ఆ నగదును ఆదివారం స్నేహితుని భార్యకు అందజేశారు. ఇందులో బాల్య మిత్రుల బృందం సభ్యులు వరికుప్పల గణేష్, ధోనాదుల కుమార్, నజీర్, మధు, చెన్నకేశవ, శ్రీనివాస్, శ్రీను నాయక్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.




## జూబ్లీహిల్స్ బై పోల్‌కు
# అన్ని ఏర్పాట్లు పూర్తి

**డ్రోన్ కెమెరాలతో నిఘా**

**హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి**

**హైదరాబాద్,నవంబర్ 09, (అక్షర గళం):** జూబ్లీహిల్స్ బై పోల్ కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామ ని జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్ లో 4 లక్షల 1 వెయ్యి 365 ఓటర్లు ఉన్నా రని తెలిపారు. జూబ్లీహిల్స్ బరిలో మొత్తం 58 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నా రని ఓటర్లు ముందుకు వచ్చి ఓటు వేయాలని అయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో మొత్తం 407 పోలింగ్ కేంద్రాలలో 226 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. పోలింగ్ ను డ్రోన్ల ద్వారా పరిశీలిస్తామని తెలిపారు. ఈసారి నాలుగు బ్యాలెట్ యూనిట్లు వాడుతున్నామని ఆయన అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ముగిశాక కూడా ప్రచారంలో పాల్గొంటే కేసులు పెడతామని, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ అన్నారు. ఈ సాయంత్రం 6 గంటల నుంచి ఆంక్షలు ఉంటాయ ని చెప్పారు. సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషేధమని కర్ణన్ అన్నారు. బల్క్ మెసేజులు కూడా పంపించకూడదని చెప్పారు. జూబ్లీహిల్స్‌ని 139 ప్రాంతాల్లో డ్రోన్లతో పటిష్ఠమైన నిఘా ఉంటుందని తెలిపారు. ఉప ఎన్నికలో 4 బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని, రేపు కోట్ల విజయ్‌భాస్కర్ రెడ్డి స్టేడియంలో ఎన్నికల సామగ్రి పంపిణీ చేస్తామని చెప్పారు.

## సీనియర్ అసిస్టెంట్‌కు
# సూపరిండెంట్‌గా పదోన్నతి

**వెల్దండ, నవంబర్ 09 (అక్షర గళం):** వెల్దండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి అమ్రాబాద్ మండల సూపర్ ఇండెంట్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆయన నాగర్ కర్నూల్ జిల్లా అదరపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీ దేవ సహాయం ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి గోపాల్ నుండి పదోన్నతి పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి అంటే మరింత బాధ్యతగా పనిచేయడమేనని, గ్రామాలలో అభివృద్ధికి కృషి చేస్తానని ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.



## మృతురాలి కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా
# ఆర్థిక సహాయం అందజేత

**వెల్దండ, నవంబర్ 09 (అక్షర గళం):** వెల్దండ మండల పరిధిలోని లాలూ తండాకు చెందిన నేనావత్ చౌలి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్, కొప్పు కృష్ణయ్య, కేశమోని గణేష్ గౌడ్ ,ఆంబోతు వెంకటేష్, రాత్లావత్ దాముల నాయక్, బాలు, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలకు మేలు కలిగే ఎటువంటి పనైనా
# ప్రజాప్రభుత్వంలో పూర్తిచేసి తీరుతాం..

**కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 09, (అక్షర గళం):** ప్రజలకు మేలు కలిగే ఎటువంటి పనైనా ప్రజా ప్రభుత్వంలో పూర్తిచేసి తీరుతామని మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం కొల్లూరు డబల్ బెడ్ రూమ్ సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, పొల్యూషన్ బోర్డ్ మెంబర్ సత్య నారాయణ రెడ్డిలు పాల్గొన్నారు ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఇక్కడ ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ వచ్చారని కానీ ఇప్పుడు ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో కాలనీ సమస్యలు ఇంత తక్కువ సమయంలోనే పూర్తిచేశామన్నారు. రేషన్ షాపులు ఏర్పాటు చేయటం, కాలనీలోకి బస్సు సౌకర్యం , డబల్ బెడ్ రూమ్ సముదాయంలో అంబులెన్స్ సౌకర్యం, హిందూ, ముస్లిం, మైనారిటీ కులాలకు వేరువేరుగా స్మశాన వాటికలు, పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయటం, వీధి దీపాలు, ప్రమాదాలు నియంత్రణకై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశామని దీనిని మనసులో గుర్తుంచుకొని ప్రభుత్వానికి మీ సంపూర్ణ మద్దతు ఇచ్చే విధంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మీ నిర్ణయం ఉండాలని కోరుకున్నారు.


గ్యార్మి జెండాతో ఊరేగింపు చేస్తున్న ముస్లిం సోదరులు

# ఘనంగా గ్యార్మి షరీఫ్

**ఆమనగల్లు, నవంబర్ 09 (అక్షర గళం):** ఆమనగల్లు పట్టణంలో పీర్ల మసీద్ కాలనీలో మహబూబ్ సుభానీ దర్గా వద్ద ఆదివారం గార్మి షరీఫ్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అంజుమనే గులాబీ ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబ్ సుభానీ దర్గా వద్ద నుండి జెండాతో పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దర్గాలో జెండాను ప్రతిష్టించి మత గురువు ఆఫీస్ మౌలానా వాహేద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు సలాం, దువా చేపట్టారు. అంజుమనే గులామే ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో


అన్నదానం చేపట్టిన మైనారిటీ నాయకులు

ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జామియా మస్జిద్ అధ్యక్షుడు మహమ్మద్ మాసూమ్, మైనారిటీ నాయకులు అలీబెగ్, చోటే బెగ్ ,జబ్బార్, బాబా షర్ఫుద్దీన్, సయ్యద్ ఖలీల్, నయీం, రజాక్, అఫ్జల్, షఫీ ఉల్లా, ఎజాస్, అలీమ్, కలీం, అప్సర్, రబ్బానీ, అజీమ్, హఫీజ్, రఫీ, నాసర్, అంజుమనే గులామే కమిటీ సభ్యులు అక్రమ్ బేగ్, బాబా, బాబా, అజహర్, అబ్బాస్, అమీర్ పాషా, అసద్, అంజద్, సోహెబ్, సోహెల్, గౌస్, రావుఫ్, పాషా, ముధసిర్, ముజంమిల్, ఆబేద్, ముబాషిర్, రిజ్వాన్ తదితరులు ఉన్నారు.

# ఇది.. భవిష్యత్‌ను నిర్దేశించే ఉప ఎన్నిక: పిసిసి చీఫ్

**వెంగళరావు నగర్ డివిజన్‌లో తుమ్మల పాదయాత్ర పాల్గొన్న పిసిసి**

**హైదరాబాద్,నవంబర్ 09, (అక్షర గళం):** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక భవిష్యత్‌ను నిర్దేశించే కీలకమయిన ఉప ఎన్నిక అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లు అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం మంత్రి తుమ్మల పాదయాత్ర నిర్వహించారు. ఈ పాద యాత్రలో పిసిసి చీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిర పరచాలనే కుట్రలను చైతన్యవంతమైన జూబ్లీ హిల్స్ ఓటర్లు తిప్పి కొట్టాలని వారు కోరారు. హైదరాబాద్ సుస్థిర అభివృద్ధి కోసం సిఎం రేవంత్ రెడ్డికి మద్దతుగా జూబ్లీ హిల్స్ ఓటర్లు చారిత్రక తీర్పు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో మేధావులు అపార్ట్‌మెంట్ వాసులు పోలింగ్ కు తరలి రావాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలన్నారు. ఎల్లారెడ్డి గూడ కృష్ణ అపార్ట్ మెంట్ వాసులు ఆత్మీయ సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు.



వెంగళరావు నగర్ డివిజన్ లో మంత్రి తుమ్మల పాదయాత్రకు పలు సంఘాలు కాలనీ వాసులు సంఘీబావం గా కదలి వచ్చారు. జూబ్లీ హిల్స్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రజలతో ముచ్చటిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంఎల్ఏ రాందాస్ నాయక్, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.